మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 10 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8

## మహా సహస్రావదాని శ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహరావుకు ఘన సన్మానం



- మడకశిర నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అర్చకులు ఆధ్వర్యంలో నరసింహరావు వారి దీవెనలు అందుకున్న రఘువీరారెడ్డి దంపతులు

**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** మహాసహస్రావదాని,పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ శ్రీ నరసింహ రావువారికి మడకశిర నియోజకవర్గంబ్రాహ్మణుల సంఘం, అర్చకుల సంఘంఆధ్వర్యంలోశాలువా కప్పి, పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా

మిగతా 2లో

# మహిళా ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం



- ఆత్మకూరులో మన డబ్బులు మన లెక్కల కార్యక్రమం
- డబ్బు చెల్లింపులో మహిళలు అప్రమత్తంగా ఉండాలి
- సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- మహిళలతో కలిసి ర్యాలీ, జండర్‌రిసోర్స్ సెంటర్ ప్రారంభం

**ఆత్మకూరు ఫిబ్రవరి 9 మనంన్యూస్ :**



మిగతా 2లో

మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి పెద్దదిక్కుగా చేయడమే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు సోమవారం మండల కేంద్రం ఆత్మకూరులో మన డబ్బులు మన లెక్కల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు మండల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు మహిళా సంఘాల సభ్యులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు

# గవి మఠం...చేతివాటం..!



✦ చలువ పందిళ్ళ ఏర్పాటు పనులు అప్పగింతలో ఉద్యోగి నియంత పోకడ ✦ మఠం ప్రతిష్టకు భంగం వాటిల్లే ప్రమాదం

**అనంతపురం ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** ఉరవకొండ గవి మఠం కార్యాలయంలో ఉద్యోగి నియంత పోకడ సంస్థానం ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా చేస్తోందని స్థానికంగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఉద్యోగికి జిల్లా స్థాయి అధికారి అండదండలు ఉండడంతోనే గవిమఠంలో చేతి వాటం ప్రదర్శిస్తున్నాడు అని కూడా స్థానికులు వాపోతున్నారు. గవి మఠం తేరులో చలువ పందిళ్ళ ఏర్పాటుకు గతం నుంచి అమలవుతున్న సంప్రదాయానికి స్వస్తి పలికి, ప్రస్తుతం ఉన్న ఉద్యోగి ఆయనకు ఇష్టం వచ్చిన వ్యక్తులకు అప్పగించాడు అని స్థానికంగా చలువ పందిల్లు ఏర్పాటు చేస్తున్నవారువాపోతున్నారు.జిల్లాస్థాయిఅధికారి అండదండలతోనే స్థానికఉద్యోగినియంత లాగా వ్యవహరిస్తు న్నాడని వారు ఆరోపిస్తున్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి పనులను ఏకపక్షంగాకట్టబెడుతున్నాడనిఉద్యోగిపైఆరోపణలు వస్తున్నాయి.అధికారులుచర్యలు తీసుకొని గవిమఠం వైభవానికి ముచ్చ రాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్య వస్తే కలెక్టర్లు, మంత్రులదే బాధ్యత



- నార్మల్ డెలివరీలు పెరిగేలా అవగాహన కల్పించండి
- ఒత్తిడి లేని విద్యా బోధన లక్ష్యం
- ఆన్ క్లైమేడ్ డిపాజిట్ల విషయంలో జిల్లా కలెక్టర్లు తక్షణం కేవైసీ చేపట్టాలి
- వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశ నిర్దేశం



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 09 మనం న్యూస్ :** అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంత్రులు, హెచ్ఓడిలు, సెక్రటరీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఆర్డీవో ఏ. మలోల తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి ఉండకూడదు... ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు వస్తే కలెక్టర్లు,మంత్రులదే బాధ్యత అన్నారు. పోషకాహారం పెంచేలా పాఠశాలలు, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, పాలసీల అమలు క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుందో అన్న అంశంపై ప్రత్యక్షంగా చూడాలని సూచించారు. పై స్థాయిలో ఎన్ని నిర్ణయాలు తీసుకున్న క్షేత్రస్థాయిలో పాలసీలు అమలు కానప్పుడు ఫలితం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. వారి వారి శాఖల పనితీరు ఎలా ఉందన్న అంశంపై పరిశీలించడానికి తరచూ ఫీల్డ్ విజిట్ చేపట్టాలని సూచించారు. వివిధ వర్గాల

మిగతా 2లో



## సీఎం చంద్రబాబుతో రాష్ట్ర మంత్రులు జిల్లా కలెక్టర్లు సమావేశం



**పుట్టపర్తి ఫిబ్రవరి 9 మనం న్యూస్ :** ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన సోమవారం ఉదయము 10 గంటలనుండి సాయంత్రము 6-30 గంటల వరకు రాష్ట్ర మంత్రులు రాష్ట్ర సెక్రటరీస్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి శాఖాపతులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలిసులు, జిల్లా , డివిజన్ మండలం మరియు "స్వర్ణ పంచాయతి ఉద్యోగస్తులతో వర్చువల్ సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో జాతీయఆర్థికసర్వే- 2025-26, జిడిపి జిఎస్‌డిపి, స్వర్ణఆంధ్ర పని సూత్రాల ఆమలు, రాష్ట్రములో అధాయని ఆర్జించు శాఖలు, కేంద్ర ప్రాయోజన పథకల అమలు మరియు పురోగతి,

మిగతా 2లో



## మహా సహస్రావదాని శ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావుకు ఘన సన్మానం

నీలకంఠాపురం దేవస్థానముల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి ధర్మ పత్ని శ్రీమతి సునీతా రఘువీర్ లు కలసి డాక్టర్ శ్రీ నరసింహారావుకు పాదాభి వందనాలుచేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆదివారం సాయంత్రం నీలకంఠాపురంలో దేవస్థానములు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నీలకంఠాష్టాకశీ ప్రవచనలు అందించేందుకు విచ్చేసిన పద్మశ్రీ పురస్కార గ్రహీత నరసింహారావు శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. అదేవిదంగా రఘువీరారెడ్డి వ్యవసాయ క్షేత్రంను సందర్శించి మాజీ మంత్రి రఘువీరారెడ్డిని అభినందించడం విశేషం.

## సీఎం చంద్రబాబుతో రాష్ట్ర మంత్రులు జిల్లా కలెక్టర్లు సమావేశం

పిపిపి ప్రాజెక్టు విధానములో పెట్టుబడి ప్రతిపాదనలు. అవేర్, డెటాలెక్, పరిపాలన సాంకేతికత ఆర్టిఫిసి యల్ ఇంటలిజెన్స్, సాధనాల స్వీతరణపై ప్రత్యేక దృష్టి రియల్ టైమ్ గవరెన్స్. నైపుణ్య భివృద్ధిగా ఉపాధి, మరియు ఒక కుటుంబము ఒక పారిశ్రామిక వేత్త మరియు శాంతి భద్రతలుపై కనబరిచిన అంశాల అమలు, పురోగతి తీసుకొనవలసిన చర్యలను, గూర్చి మంత్రులు మరియు అధికారులతో చర్చించి దిశా నిర్దేశము చేసారు.

## స్కూల్ భవనంపై నుంచి పడి వ్యక్తికి గాయాలు



**నల్లచెరువు ఫిబ్రవరి 09 మనంన్యూస్ :** మండలపరిధిలోని చెవిటివారిపల్లిలోని మండల పరిషత్ పాఠశాల భవనంలో సోమవారం ప్రమాదంచోటు చేసుకుంది. పాఠశాల ఆవరణలో ఉన్న బాత్రూమ్‌పై ఏర్పాటు చేసిన బల్బు మరమ్మతులకు గురికావడంతో గ్రామానికి చెందిన సాంబ అనే వ్యక్తిని బల్బు రిపేర్ చేయాలని ఉపాధ్యాయులు కోరారు. దీంతో సాంబ నిచ్చెన సాయంతో పాఠశాల భవనం పైకి ఎక్కి బల్బు మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా నిచ్చెన జారిపోవ డంతో పైనుంచి కిందపడ్డాడు. ఈ ఘటనలో సాంబకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సాంబను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆర్‌ఎంపీ క్లినిక్‌కు నోటీసులు జారీ



**హిందూపురం/లేపాక్షి ఫిబ్రవరి 09 (మనంన్యూస్):** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి తహసీల్దార్ జీ.సౌజన్య లక్ష్మీ , మెడికల్ ఆఫీసర్ డా. వెంకట చిరంజీవి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేంద్ర ఆధ్వర్యంలో సోమవారం లేపాక్షి నందలి కంచిసముద్రం రోడ్డుకు ఎదురుగా ఉన్న శ్రీ లక్ష్మి శ్రీనివాస ఆర్‌ఎంపీ క్లినిక్ ను తనిఖీ చేయడం జరిగింది. సదరు క్లినిక్ నందు ప్రభుత్వం నిర్దేశిత అనుమతులు మరియు అర్హతలు లేకుండా క్లినిక్ ను ఏర్పాటు చేసి మరియు స్టెరాయిడ్స్ వాడటం, అనుమతులు లేని వైద్యం నిర్వహిస్తున్నట్లు తనిఖీ నందు నిర్ధారితమైనదని అధికారులు తేల్చారు. సదరు క్లినిక్ కు నోటీసు ఇచ్చి 3 రోజుల లోపు వివరణ ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. అంతేకాక ఈ క్లినిక్ ను మూసి వేయడం జరిగిందని తహసీల్దార్ మెడికల్ ఆఫీసర్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్ పేర్కొన్నారు.



# మహిళా ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వంటింటికే పరిమితమైన మహిళలు స్వయం ఉపాధి సాధించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చారన్నారు మహిళలు మనోధైర్యంతో అడుగు బయటపెట్టి ఈరోజు కుటుంబాలను పోషించే స్థాయికి ఎదిగారన్నారు బ్యాంకులు ఎలాంటి శూరిటీ లేకుండా రుణాలు ఇచ్చేది ఒక్క మహిళా సంఘాలకు మాత్రమే అన్నారు మహిళలు క్రమం తప్పకుండా రుణాలు చెల్లిస్తూ వివిధ పనుల్లో స్వయం ఉపాధి పొందాలన్నారు రుణాలు చెల్లిస్తున్నప్పటికీ కొంతమంది యానిమేటర్లు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు అనంతపురం రూరల్ మండలంలోని ఐదు సంఘాలకు సంబంధించి 50 లక్షలు చెన్నే కొత్తపల్లిలో 32 లక్షల వరకు మోసం జరిగిందని తెలిపారు ఇలాంటి మోసాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన డబ్బులు మన లెక్కల కార్యక్రమం తీసుకొచ్చారన్నారు ఈ యాప్ ద్వారా ఎంత రుణం తీసుకున్నాం ఎంత చెల్లిస్తున్నాం ఇంకా ఎంత చెల్లించాలి వంటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు యాప్ పై అధికారులు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు చదువురాని మహిళలు ఇంట్లో తమ పిల్లలకు చూపించి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు జెండర్ రిసోర్స్ కేంద్రం సంఘ సభ్యులు సమస్యలను చెప్పుకునేందుకు వేదికగా ఉపయోగపడుతుందన్నారు ఆత్మకూరు మండలంలోని మండల సమైక్యలో 956 సంఘాలు 8767 మంది సభ్యులు ఉండగా బ్యాంకు లింకేజీ ద్వారా 416 సంఘాల్లోని 4125 మంది సభ్యులకు 31 కోట్ల 50 లక్షల రూపాయలు శ్రీనిధి ద్వారా 290 సంఘాల్లోని 752 మంది సభ్యులకు ఏడు కోట్ల 21 రూపాయలు ఉన్నతి ద్వారా 49 సంఘాల్లో 83 మంది సభ్యులు ఏడు కోట్ల 30 లక్షలు సీఐఎఫ్ ద్వారా 64 లక్షలు శ్రీ శక్తి ద్వారా 90 సంఘాల్లోని 90 మందికి కోటి రూపాయలు మొత్తం ఇప్పటివరకు 874 సంఘాల్లోని 515 మంది సభ్యులకు 44.80 కోట్ల రుణాలు మంజూరయ్యాయి అన్నారు ఈ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు మహిళల కోసం ఎన్నికల ముందు హామీ మేరకు తల్లికి వందనం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు అనంతరం మహిళా సంఘ సభ్యులకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గడిబూటి నారాయణస్వామి ఎం ఎస్ ఎం డైరెక్టర్ వెంకటనారాయణ నియోజకవర్గ ప్రత్యేక అధికారి సుభద్రమ్మ పియాలేరు సొసైటీ అధ్యక్షుడు కృష్ణమోహన్ చౌదరి సూక్ష్మ చిన్న పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ కన్వీనర్ శ్రీనివాసులు మాజీ కన్వీనర్ పలమాసి సూరి ఎంపీడీవో లక్ష్మి నరసింహస్వామి ఎమ్మార్వో లక్ష్మీ నాయక్ వివిధ శాఖల అధికారులు ఏపీఎం పద్మావతి ఆనిమేటర్లు మహిళా సంఘ సభ్యులు ఈ లారీలు టిడిపి నాయకులు కందుల ఓబుళపతి అక్కులన్న మూడిండ్ల ఆ దెప్ప పూల ఓబుళపతి అంత్య అంకె ఆనందు నాయి బ్రాహ్మణ ఆనందు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు



## హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య సమస్య వస్తే కలెక్టర్లు, మంత్రులదే బాధ్యత

ప్రజలతో అధికారులు తరచూ మాట్లాడుతూ ఉంటే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తాయని చెప్పారు. పి4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమం, మార్గదర్శిలు బంగారు మిత్రులను నియమించుకోవాలని సూచించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్టీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలి. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకంగా నిలుస్తుంది. కి - పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాల న్నారు. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండుసార్లు పరిశీలించాలన్నారు." సంజీవని ద్వారా జూలై 2026 నాటికి 66 లక్షల హై రిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలి. 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల స్క్రీనింగ్ చేపట్టాలి. కేర్ అండ్ గ్రో ద్వారా మాతా శిశు ఆరోగ్యం, పెరుగుదలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం అందించటంతో పాటు అవసరమైన సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల లోను పౌష్టికాహారాన్ని అందించేలా కార్యాచరణ ఉంటూ... వీలుంటే అన్న క్యాంటీన్లలో కూడా పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. పరీక్షలు అంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేలా ఈ కార్యాచరణలో భాగం చేయాలి. ఒత్తిడి కారణంగావిద్యార్థులుఆత్మహత్యలు చేసుకోవడానికి వీల్ లేదన్నారు. విద్యా వ్యవస్థలో స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. వయోజన విద్యలో మరింత మెరుగైన ఫలితాలను సాధించేలా డ్వాక్రా మహిళా సహకారం తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో శివశంకర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, హౌసింగ్ పీడీ శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, పి ఆర్ ఎస్ సి సుబ్బరాయుడు, డ్రామా పిడి సలీం భాష, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఆర్డిఏపిడి శైలజ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముదా, డిఇఓ ప్రసాద్ బాబు, జిల్లా టూరిజం అధికారి ప్రసాద్, మెప్మా పిడి విశ్వ జ్యోతి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శివజిత్ దీక్షతో 16 మంది భక్తుల శ్రీశైలం ప్రయాణం

**డి హిరేహాల్ ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** శివనామ స్మరణాల మధ్య ఇరుముడి దీక్ష స్వాములు 16 మంది శ్రీశైలం ప్రయాణం చేసారు. మండల పరిధిలోని కాదలూరు గ్రామంలో శివాలయంలో ఉదయం శ్రీశైల మల్లికార్జున స్వామికి ప్రత్యేక అభిషేకాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమశివాయ" నామస్మరణలతో మార్మోగగా, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం 41 రోజుల శివజిత్ దీక్షను నియమ నిష్ఠలతో పూర్తి చేసుకున్న 16 మంది శివ భక్తులు ఇరుముడి కట్టుకొని శ్రీశైల మల్లికార్జున



స్వామి దర్శనార్థం భక్తిపూర్వకంగా బయలు దేరారు. ఈసందర్భంగానిర్వహించినశ్రీశైల మల్లికార్జున శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి వైభవంగా సాగింది. భక్తులకు పూజా ప్రసాదాలను పంపిణీ చేయగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు భక్తిపూర్వకంగా శివ స్వాములను శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధికి సాగనంపారు. ఈ కార్యక్రమం శాంతి యుతంగా, భక్తి పరవశమైన వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పటేల్ మోహన్ రెడ్డి, సర్పంచ్ హనుమంత్ రెడ్డి, గురుస్వామి మల్లికార్జున రెడ్డి, హనుమంత రెడ్డి, శివాలయం అర్చకులు, సోమలాపురం పంచాయతీ సొసైటీ ప్రతినిధి కురుబ శంకర్, సోమలాపురం టీడీపీ నాయకుడు గుడ్డెం బసవరాజు, కాదలూరు బోయ హనుమంతప్ప, బోయ గంగమ్మ, బళ్లారి చేతన్ కుమార్, పాత హడగలి పెద్దింటి హనుమంతప్ప, కొత్త హడగలి లక్ష్మన్న, కానిస్టేబుళ్లు సుంకన్న, నాగరాజు, రమేష్, సీనియర్ జర్నలిస్ట్ మల్లయ్య, ఆర్ టివి విలేకర్లు అనిల్ కుమార్ రెడ్డి, మనం దినపత్రిక బసవరాజుతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు, బంధువులు, శివ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెత్త...మురుగు..“ రోడ్డు“పైనే..!

■ ప్రమాదాలు బారిన పడుతున్న కాలనీవాసులు ■ వాగ్దానమిచ్చిన పాలకులు కన్నెత్తి చూడలేదు ■ పన్నులు చెల్లిస్తున్నాం... మౌలిక వసతులు ఏవీ..?



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 9,మనం న్యూస్:** రోడ్డుపైనవేసిన చెత్త కుప్పలు దుర్వాసన దుర్గంధం వెదజల్లుతుంది. డ్రైనేజీ కాలువ లేక రోడ్డుపై మురుగునీరుపారడంతోప్రమాదాలబారిన పడడమే కాకుండారోగాలు బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అప్పుడు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయిస్తామని హామీలు ఇచ్చిన పాలకులు పేదలు పడుతున్న ఇబ్బందులు గురించి కనీసంకన్నెత్తికూడాచూడలేదనిఇందిరమ్మ కాలనీవాసులు వాపోతున్నారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ శివారు ఉన్న ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటి పట్టాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలో మౌలిక వస్తువులు లేకపోయినప్పటికీ ఇంటి నిర్మాణం చేసుకొని కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు.

రోడ్డు పక్కనే చెత్త కుప్పలు... రహదారి మధ్యలో మురుగునీటి ప్రవాహం..

పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు ఎప్పుడు వస్తారో... ఎప్పుడు పోతారో.. తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆ కాలనీ చెత్తను పురపాలక ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న రోడ్డుపై వేస్తున్నారు.సమీపగృహనీలు చెత్త వేయకండి...అని తోటివారికి చెబితే గొడవకు వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కనీసం వేసిన చెత్త రెండు మూడు రోజులు వ్యవధిలో తొలగింపు చేస్తారంటే... అలా పారిశుద్ధ్య కార్మికులు తొలగింపు చేయకుండా అలాగే ఉంచుతున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుంది.ఆదారిలో వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా డ్రైనేజీ కాలువ నిర్మాణం చేయకపోవ డంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో కాలనీవాసులు పాసిపట్టిన మురుగునీటిలో జారిపడి ప్రమాదాలు బారున పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పన్నులు చెల్లిస్తున్నాం... మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం

పట్టణంలో ఉన్న బడా బాబులు ఇళ్ల వద్ద సిమెంటు రహదారులు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, ప్రతిరోజుతాగునీటి వసతి వంటి మౌలిక వసతులు పాలకులు..అధికారులుకల్పిస్తారు. వారు చెల్లిస్తున్నట్లేనిరుపేదలుకూడాపన్నులు చెల్లిస్తున్నాం. కానీ మౌలికవసతులుకల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇందిరమ్మ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. పన్నులు మాత్రం ఒత్తిడి చేసి వసూలు చేస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. 15 రోజులకు ఒకసారితాగునీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు.పాలకులు,ఉన్నతాధికారులు చొరవ చూ పి కనీసమౌలికవసతులుకల్పించాలని కోరుతున్నారు.

రోగాలు బారిన పడుతున్నాం : నూర్జహాన్, ఇందిరమ్మ కాలనీ, ధర్మవరం

కాలనీ ఏర్పాటు అయినప్పటి నుంచి పాలకులకు చెబుతున్నాం. డ్రైనేజీ కాలు లేక రోడ్డుపై మురుగు నీరు పారుతుంది కాలువ ఏర్పాటు చేసి సిమెంటు



రహదారి నేర్పించాలని చెబుతున్నాము. కానీ పాలకులు పట్టించుకోలేదు. అధికారులు చొరవ చూపలేదు. దీంతో మురుగునీటి ప్రభావంతో రోగాల బారిన పడుతున్నాము.

గెలుస్తానే కాలువ రోడ్డు వేయిస్తామని వాగ్దానం చేశారు: కాశమ్మ, ఇందిరమ్మ కాలనీ ధర్మవరం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారం కోసం వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ గెలుస్తానే తప్పకుండా రోడ్డు, కాలువ వేయిస్తానని వాగ్దానం చేశారు. 18 నెలలు గడిచినప్పటికీ కనీసంకన్నెత్తి కూడా కాలనీపై చూడలేదు. గుంతల రోడ్లు పాచిపట్టినమురుగునీరులో మాలాంటి ముసలోళ్ళుజారిపడుతున్నాం.పాలకులుఇప్పుడైనా స్పందించిడ్రైనేజీ, రోడ్డు వేయించాలని కోరుతున్నాను.





# లేబర్ కోడ్స్‌ను త్రిప్పి కొడదాం

సిఐటియు/రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 9 మనం న్యూస్ :** గ్రామీణఉపాధి హామీకూలీల పొట్టకొట్టే, విబిజి రామ్ జి పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దుచేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు ఈ నెల12న తలపెట్టిన సార్వత్రికసమ్మెకుసిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, సిఐటియు నాయకులు జె.వి. రమణ,రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు, ఎస్.హెచ్.బాష, రైతు సంఘం మండలకార్యదర్శిశేషంపల్లిమారుతి, పిలుపునిచ్చాయన్నారు. సోమవారం ధర్మవరం పట్టణంలోనే దేశవ్యాప్తసమ్మెకుసంబంధించిప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద నుండి కళాజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, సాయిబాబా గుడి, వరకు అక్కడ నుంచి తిరిగి గాంధీనగర్ సర్కిల్, టిఆర్టి సర్కిల్, పాత బస్టాండ్, అంజుమన్ సర్కిల్ మీదుగా సిఐటియు ఆఫీస్ వద్దకు చేరుకోవడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూకార్మికుల హక్కులను కాపాడే చట్టాలను రద్దు చేసి, కార్మికుల హక్కులను అణచివేసే 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మనదేశంలో ఉన్న అతి కొద్ది మంది కార్పొరేట్లకు అమ్ముడుపోయిందన్నారు.కార్మికవర్గాన్ని మరింతగా ఇబ్బందులు పెట్టడానికి, కార్పొరేట్ సంస్థల యజమానులు మరింతగా దోచుకోవ డానికి, ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నా యనేదివారి విధానం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, రైతులు, పట్టణ ప్రజానికం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిస్తూ, ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు ఎల్,ఆది నారాయణ, మున్సిపల్ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్,వెంకటేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సరస్వతి, అరుణ, పోతక్క, చేనేత కార్మికసంఘం అధ్యక్ష కార్యదర్శులుఖాదర్ భాషా, గుంపుహరి, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మిక సంఘము అధ్యక్ష కార్యదర్శులు బొగ్గునాగరాజు, అనిల్,దస్తగిరి ,కేశవనారాయణ,జీ వెంకటనారా యణ,మున్సిపల్ కార్మికసంఘంఅధ్యక్ష కార్యదర్శు లుమేకల బాబు, లక్ష్మీ ఓబులేసు, వెంకటరాముడు, మారుతి,రమేష్, రెగ్యులర్కార్మికసంఘం నాయకు లుశ్రీరాములు, పుల్లన్న,ట్రాన్స్పోర్ట్రంగం నాయ కులుఎస్,రఫీ, షేక్షావలి,తదితరకార్మికులు పాల్గొన్నారు

# శ్రీ సత్యసాయి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కేతిరెడ్డి నియామకం

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 9 మనం న్యూస్ :** ధర్మవరంమాజీఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకట రామిరెడ్డిను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో శ్రీసత్య సాయి జిల్లా యువజనవిభాగంఉపాధ్యక్షులుగా నియమించారు. సందర్భంగా కేతిరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసములోస్థానిక వైసీపీ నా యకులు కలిసిగజమాలతోసత్కరించి,పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలుతెలియజేశారు.శ్రీసత్యసాయి జిల్లాయువజనవిభాగంఉపాధ్యక్షులురెడ్డివారి రాజ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్నారాయణరెడ్డి, చాంద్‌భాషా, జెసిపి విజయభాస్కర్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.



# రైతు కుటుంబాలకు అండగా టకాయి కీలకపాత్ర

గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు




**అనంతపురం, ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** రైతు కుటుంబాలకు అండగా టకాయ్ కీలకపాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం నిర్వహించిన ప్రీ-లాంచ్ సర్వేలో 77 శాతం మంది వరి రైతులు వేగవంతమైన తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం, మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకుంటున్నట్లు వెల్లడైందన్నారు. అందుకే జపాన్‌కు చెందిన ఐ ఎస్ కె సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకొని భారతీయ రైతులకోసంటకాట్ను అందుబాటులోకి తెస్తున్నామని, సైక్లాప్రిన్ సాంకేతికతతో పనిచేసే ఇది, పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణమే అడ్డుకోవడంతో పాటుసుదీర్ఘకాలంపాటుతెగుళ్లను అదుపులో ఉంచుతుందన్నారు. ఈ విధానం తెగుళ్ల ఉధృతిని తగ్గించి, రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంలో, స్థిరమైన, నాణ్యమైన అధిక దిగుబడులను సాధించడంలో సహాయపడుతుంది. ఇప్పటికే మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరకు పంటల్లో కూడా దీని వినియోగానికి అనుమతులు రాబోతున్న నేపథ్యంలో, మారుతున్న వ్యవసాయ పరిస్థితుల్లో ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతుందన్నారు.

# మడకశిర డ్వామా ఏపిడిగా జ్యోతి



**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** మడకశిర డివిజన్ డ్వామా నూతన ఏపిడిగా జ్యోతి బాధ్యతలు చేపట్టారు. ఆమె పుట్టపర్తి నుంచి బదలిపై మడకశిర కు రావడం జరిగింది. మడకశిర పట్టణంలోని డ్వామా ఏపిడి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని ఉపాధి హామీ పథకం ఏపిఓలు టెక్నీకల్ అసిస్టెంట్స్ లు తదితరులు ఏపీడి ని వారు మర్యాదపూర్వకంగా కలసి పరిచయం చేసుకున్నారు. అనంతరం పండ్లు అందిశీచి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీఓలు భార్గవి, శివన్న, జగదీష్, ఓబుళప్ప, మంజునాథ్, టెక్నీకల్ అసిస్టెంట్స్ లు హెంద్రి,ఈరన్న,గుండుమల లోకేష్, తిరుమలగౌడ్,తదితరులు ఏపీడి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# 1బిలో మార్పుచేయాలంటూ రెవెన్యూ క్లినిక్‌లో వినతి

– గుడిబండ తహసీల్దార్ శ్రీధర్

**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద గల వ్యవసాయ శాఖ గోదాములో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో గుడిబండ మండలం, మొరుబాగిలు గ్రామానికి చెందిన దొడ్డతిమ్మక్క పట్టాదారు పాస్ పుస్తకం 1బి లో అవకతవకలు చోటు చేసుకుందని దాన్ని వెంటనే సరి చేసి న్యాయం చేయాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గుడిబండ తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పణికిషోర్,ఎంఆర్ఐ నేల కోటప్ప, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న అసెంబ్లీ సమావేశాలలో జాబ్ క్యాలెండర్‌పై ప్రకటన చేయాలి

■ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలి ■ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏ.ఐ.వై.ఎఫ్ ఆందోళన




**అనంతపురం ఫిబ్రవరి 09 మనం న్యూస్ ప్రతినిధి :** జరుగబోవు అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ పై ప్రకటన చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐవైఎఫ్ కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు.కార్యక్రమానికి అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూగత సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి నేతలు అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేస్తామని, ప్రతి యేటా జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగ యువతకు శిక్షణ ప్రోత్సహకాలు ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని హామీలిచ్చారన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి 19నెలలు గడచినా ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరినితాముఖండిస్తున్నామన్నారు.జాబ్ క్యాలెండర్ పై జరుగబోవు అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలన్నారు.ఎన్నికలహామీమేరకునిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ,ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, తద్వారా నిరుద్యోగ యువతకు కలిగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలపైఓ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అలాగే ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ మేరకు న్యాయంచేయాలన్నారు.ప్రభుత్వఆధీనంలోని మద్యం దుకాణాలుమూసి వేయడం వలన గతంలో ఏపీ బేవరైజెస్ లో పనిచేసి నేడు రోడ్డున పడిన నిరుద్యోగ యువతకు ప్రత్యామ్నయం చూపాలన్నారు..గత ప్రభుత్వంలో ఏపీ సివిల్ సప్లయిస్ లో రేషన్ వాహనాలకు డ్రైవర్లు, హెల్పర్లకు న్యాయం చేయాలన్నారు..గతంలో నిర్వహించిన టెట్ పరీక్షతో నష్టపోయిన రెండు లక్షల మంది భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని తిరిగి ప్రత్యేకమైన టెట్ నిర్వహించాలన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగఅవకాశాలుకల్పించాలి.ఈడిమాండ్లపరిష్కారానికి వెంటనేచర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుకోట్రెష్.కోశాధికారిశ్రీనివాస్,ఉపాధ్యక్షులు ధనుజయ్,నగరనాయకులురాంబాబు, సురేంద్ర,తేజ, రియాజ్, తనుష్, లలితా నాయక్, గౌతమ్, జశ్వంత్, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 09 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరే ట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం సాయంత్రం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ( ఆర్.బి.ఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థికఅవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు సాధ్యమని, ఈ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం) జి.నరేష్ రెడ్డి తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ మహిళా మృతి

మృతురాలు ఆచూకీ తెలిస్తే తెలియ జేయండి - అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం



**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** గుర్తు తెలియని ఓ వాహనం ఢీ కొట్టడంతో ఓ మహిళా సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం మడకశిర మండలంలో చోటు చేసుకుంది. మడకశిర అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం తెల్లవారుఝామున సుమారు 4గంటల సమయంలో మడకశిర మండలం, గౌరీపురం గ్రామంలో ఒక గుర్తు తెలియనివాహనంసుమారు 40 సంవత్సరముల వయస్సు గల ఒక మహిళను ఢీ కొట్టి వెళ్లిపోయిశీదన్నారు. సదరు మహిళకు తలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో ఆ మహిళా అక్కడికక్కడే మృత్యు వాత పడినట్లు గ్రామస్తులు ద్వారాతెల్సిందన్నారు.ఈ ఫోటోలోని మహిళఆచూకీ ఎవరికైనా తెలిసిన ఎడల మడకశిర పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వవలసినదిగా సీఐ కోరారు. అర్బన్ సీఐమడకశిర –9490112475,ఎన్. వి.రామిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ – 9440553820 నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా వారు కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి

■ ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజుకు వినతి ■ మడకశిర తాలూకు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు



**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరానికి తమవంతు బాధ్యతగా కృషి చేయాలని కోరుతూ మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మడకశిర తాలూకు అధ్యక్షుడు నటరాజ్, కార్యదర్శి రాం ప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు కలసి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి తాలూకా రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్య నారాయణ వారి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడువిబి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన,మడకశిర తాలూకా అధ్యక్ష,కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు కలసి ఉద్యోగస్తులతో కలసి తమకు రావలసిన పి ఆర్ సి, డిఏలు సరెండర్ లీవులు మనకు రావాల్సిన రూ 35 వేల కోట్ల బకాయిల గురించి ఎమ్మెల్యే కు స్పష్టంగా వివరించి ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షుడు వి బి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు లోకేశ్వర రెడ్డి, తాలూకా సెక్రటరీ రాంప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లు రెడ్డి ప్రకాష్. శివ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేష్, జాయింట్ సెక్రెటరీ, తదితరులు తాలూకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హాలుకూరు ఎఫ్ పి షాపు అకస్మికంగా తనిఖీ

■ నిత్యావసర సరుకులు నాణ్యత పంపిణి పట్ల కార్డు లబ్ధిదారులతో వివరాలు సేకరణ ■ కేంద్ర బృందం సిఎస్‌డిటీ రామాంజినేయులు



**అమరాపురం, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** అమరాపురం మండలంలోని పంచాయతీ కేంద్రమైన హాలుకూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రజాపంపిణి చౌకధాన్యపు షాపును సోమవారం కేంద్రప్రభుత్వం సెంట్రల్ టీమ్ సిఎస్‌డిటీ రామాంజినేయులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపులోని బియ్యం, చక్కెర, జొన్నలు, రాగులు నాట్యతను పరిశీలించారు. అదేవిదంగా సరుకుల తూకం తదితర వాటిని అయన క్షుణ్ణంగా పరిశీలించారు.షాపులోనిల్వఉన్న సరుకుల వివరాలను సదరు డీలర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలోని 15 మంది కార్డు లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి వారితో ముఖా ముఖిగా సెంట్రల్ టీమ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాయితితో పంపిణి చేస్తున్న నిత్యావసర సరుకులు బియ్యం, చక్కెర, జొన్న, రాగి తదితర వాటిని సదరు డీలర్ సకాలంలో సక్రమంగా అందిస్తున్నారా?, సరుకులు నాణ్యతగా ఉంటాయా?,తూకల్లో ఏమైనా తేడా వస్తుందా? తదితర అంశాలు పట్ల సెంట్రల్ టీమ్ కార్డు లబ్ధిదారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. 15మంది బియ్యం కార్డుల లబ్దిదారుల ఇంటివద్దకేవెళ్లివారుఆరాతీశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహాసీల్దార్ లక్ష్మీనరసింహం, సి ఎస్ డి టీ నవీన్ కుమార్, విఆర్ఓ,విఆర్ఏ పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో జాబ్ మేళా

ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**ధర్మవరం అర్బన్, ఫిబ్రవరి 9, మనం న్యూస్ :** ధర్మవరంనియోజకవర్గంలోనినిరుద్యోగ యువతకు ఉపాధిఅవకాశాలుకల్పించాలనేలక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్ మేళా2026ను నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాను రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో, సంపూర్ణ సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లువెల్లడించింది.యువతకు నైపుణ్యాధారిత ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన కార్యక్రమమని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఫిబ్రవరి 11, 2026 (మంగళవారం) నాడు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళాలోఅపోలో ఫార్మసీలు,కోటక్‌మహీంద్రా బ్యాంక్ (మైక్రోఫైనాన్స్), బిగ్ బాస్కెట్, టాటా ఎలక్ట్రానిక్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, ప్రీమియర్ ఎనర్జీస్, డిక్సన్ ఎస్.వీ ఎస్.సర్వీసెస్, కాన్సెంట్రిక్స్ స్టాఫింగ్ సొల్యూషన్స్‌తదితరప్రముఖసంస్థలు పాల్గొననున్నాయి.ఇంటర్,డిప్లొమా,ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీయూసీవంటిఅర్హతలుకలిగినఅభ్యర్థులకు ప్రొడక్షన్,క్వాలిటీ,అసోసియేట్, టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, కస్టమర్ సపోర్ట్, స్టోర్ ఎగ్జిక్యూటివ్ వంటి విభాగాల్లోఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగాలుబెంగళూరు, హైదరాబాద్, పెనుకొండ, కడప, నాయుడుపేట, అనంతపురం తదితర ప్రాంతాల్లోఅందుబాటులోఉంటాయని వెల్లడించారు. నెలకు సుమారు రూ.12,000 నుండి రూ.25,000 వరకు వేతనం, కొన్ని కంపెనీల్లో ఆహారం,వసతి,రవాణాసదుపాయాలు, ప్రోత్సాహకాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాకుహాజరుకావాలనుకునేఅభ్యర్థులు ముందస్తుగా వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ధర్మవరంనియోజకవర్గంలోని నిరుద్యోగయువతఈసువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన ధృవపత్రాలతో జాబ్ మేళాకు హాజరుకావాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కార్యాలయం తరఫున విజ్ఞప్తి చేశారు.అదనపు వివరాలకు 91822 88465 నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న ప్రధాని మోదీ

## డ్వామా కార్యాలయం ఎదుట సిపిఐ శ్రేణుల ధర్నా



**అనంతపురం. ఫిబ్రవరి 09 మనం న్యూస్ ప్రతినిధి :** ఉపాధి హామీ పథకానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తూట్లు పొడుస్తున్నారని ఆరోపిస్తూ, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ సోమవారం నగరంలోని డ్వామా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్ర ప్రదేశ్ మహిళ సమాఖ్యల వారు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. బి. కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యంనారాయణస్వామిపాల్గొన్నారు. ఈ సంద ర్భంగానారాయణ స్వామి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసల నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు సైతం కితాబు ఇచ్చిందన్నారు. ఎన్.డి.ఏ ప్రభుత్వం ఈ పథకానికి 'వి.బి.జీ రాంజీ' అనే పేరు పెట్టి, గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ చర్యను తక్షణం మానుకొని పాత చట్టం ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధా తధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం, కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు కేటాయించేదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యమన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందన్నారు. అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలవారు ఈ విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గమన్నారు. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి.బి.జి. రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డ్వామా ఏ.పి.డి సుధాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమములోజిల్లా సిపిఐ సహా యకార్యదర్శి జె రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి,సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ స్వామి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. యల్. రామాంజి నేయులు, సిపిఐజిల్లాకార్యవర్గసభ్యులు సి. లింగమయ్య, చిన్నప్ప యాదవ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి. పెదయ్య, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మంచినీళ్ల పార్వతి ప్రసాద్, మండల సిపిఐ నాయకులు బి. రామకృష్ణ,నాగేంద్ర, నరేష్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప,సూర్య నారాయణ, మల్లారా యుడు, మహిళ సమాఖ్య నాయకురాళ్లు లక్ష్మీదేవి, అజబీ, కమ్మక శరంబి, సిపిఐ నాయకులు దుర్గాప్రసాద్, ఆనంద్,రమణ, ఏ.ఐ.వై.ఎఫ్ నాయ కులు. ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.



# బంజారాల్లో చైతన్యం రావాలి.. యువత సేవాలాల్ మార్గంలో నడవాలి

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడ పత్రికలను ఆవిష్కరించిన మాజీ మంత్రి శైలజానాథ్

**అనంతపురం. ఫిబ్రవరి 09 మనంన్యూస్ప్రతినిధి :** బంజారాలలో చైతన్యం రావాలని, ప్రతి యువత సేవా లాల్ మార్గంలో నడవాలని మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ నాయక్, అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ నాయకుడు ఎం. శ్రీనివాస్ నాయక్ ల అధ్యక్షతన స్థానిక నాయక్ నగర్ లోని శైలజనాథ్ నివాసంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని ఆయన గోడ పత్రికలను విడుదల చేసారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మాట్లాడుతూ గుత్తి సమీపంలో గల సేవాఘడ్ లో ఈ నెల 13, 14, 15 తేదీల్లో పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరగనున్నాయన్నారు. కనుక ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. బంజారాల ఆరాధ్య దైవమైన



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరంధామరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు, జడ్పిటిసి భాస్కర్, వెంకటేష్ నాయక్, సోముల నాయక్, దనుంజయ నాయక్, సీన నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

**బొమ్మనహాల్ ఫిబ్రవరి 9 మనం న్యూస్ :** మండలం లోని మీ భూమి మీ హక్కు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితీగాఎమ్మెల్యేకాలవశ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు పాలనలో రైతు శ్రేయస్సు కొరకు వారి బాగుకోసం పని చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.రైతు మేలుకోరే ప్రభుత్వానికి ప్రతి రైతు కుటుంబం కృతజ్ఞతగా ఉండాలని సూచించారు. రాబోయే 20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొనసాగేలా తమ సంపూర్ణ మద్దతు, సహకారాలు అందించాలనివిజ్ఞప్తిచేశారు. మీరిచ్చిన అవకాశంతో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అన్నదాతల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వైకాపా పాలనలో రైతు సొంత పట్టాదార్ పాస్ పుస్తకంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ముద్రిం చడంతో తమ భూమిపై తమకు సంపూర్ణ హక్కు ఉందో..? లేదో..? అనే ఆందోళన, సందిగ్ధత రైతులనుతీవ్రంగాకలచి వేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్" అనే ఆనల్ల చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేయడం జరిగిం దన్నారు. అదే స్థానంలో రైతులకు తమ భూమిపై శాశ్విత హక్కు, అధికారం కలిపిస్తూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకా లను అందజేయడం జరుగుతోంద న్నారు. వైకాపా ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని పూర్తిగా చెరిపివేసి రైతుకు తమ భూమి పై శాశ్వతంగా హక్కు పొందే అవకాశం కల్పించామ న్నారు. బొమ్మనహల్ మండలంలో సుమారు తొమ్మిది వేల పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 6067 పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన సుమారు 2900 పాస్ పుస్తకాలను దశలవారీగా రైతు లందరికీ అంద జేయటంజరుగుతోందన్నారు. సింగేపల్లి గ్రామంలో 667 పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కనీస మద్దతు ధరపై రికార్డు స్థాయిలో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయి ంచిన రైతులకు 24 గంటల్లో వారి ఖాతాల్లో సొమ్ముజమ చేశామన్నారు. 2025లో రాయదుర్గం నియోజక



వర్గ పరిధిలో 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రైతులకు రూ.60 కోట్లు మంజూరు చేయడంఓ రికార్డని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ న హాల్ తాసిల్దార్ సి, మునువేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డిసింగల్విండోచైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, టీడీపీ నాయకులుముల్లంగి, నారా యణస్వామి, జగన్నాథ్ రెడ్డి, కుమ్మరి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు, పయ్యావుల అనిల్, పయ్యావుల మోహన్, కొత్తపల్లి మహేంద్ర,గోపాల్,బొంబాయిఈరన్న,కేపీ వన్నూరు స్వామి, కేశప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు ఆదాయ వృద్ధిపై శిక్షణ




**కణేకల్ ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** ప్రీతి మండల సమాఖ్య కార్యాలయం లో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం)ఆంజనేయులు ఆధ్వర్యంలో సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు రెండు రోజుల పాటు అనగా 7,9 ఫిబ్రవరి 2026 శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ సీడ్ క్యాపిటల్ తీసుకున్న సభ్యులు ఆహార ఉత్పత్తి చేతులతోనే కాకుండా, యంత్రాలు సహాయంతో భారీ స్థాయిలో చేపట్టి ఆదాయం సంపాదించాలని సూచించారు. ఇందులో భాగంగా స్త్రీ నిధి లోన్ ద్వారా రూ.40 వేలు పొందిన సభ్యురాల్లకు, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ప్రైజస్ లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం లో శిక్షణ ఇచ్చినట్టు ఏపీఎం ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి సీడ్ క్యాపిటల్ లోన్ తో పాటు అదనంగా మరికొంత లోను రూ.75 వేలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 35% సబ్సిడీతో కొనసాగుతున్న పథకాలను వివరించారు. ఇది మండలం లో అన్ని గ్రామాల నుండి సభ్యులు కు సక్రమంగా కొనసాగిస్తున్న వారికి ఈ లోన్ ఉపయోగపడుతుందని కావున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఇందులో భాగంగా డిఆర్పీ, సిఆర్పి పాల్గొని పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంమండలసమాఖ్య అధ్యక్షురాళ్లు వనజమ్మ, కార్యదర్శి నరజాహాన్ సమక్షంలో లో జరిగింది. ఈ కార్యక్రమం లో సిసి లు గోవిందు, తిమ్మారెడ్డి, వన్నారుస్వామి,తిప్పేస్వామి, చంద్రశేఖర్, ఎర్రిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# త్రో బాల్ ఛాంపియన్ కప్‌ను సాధించిన సునీత




**డి. హీరేహాల్ ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** మహిళా ఉపాధ్యాయుల లీప్ త్రో బాల్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయిలో అత్యంత ఉతకంత భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అనంతపురం జట్టు ఏలూరు జిల్లాను 2-1 సెట్ల తో ఓడించి లీప్ మహిళా త్రో బాల్ ఛాంపియన్‌గా మండలానికి చెందిన వి సునీత ప్రతిభ ను కనభరిచి కప్ గెలిచినట్టు వారు తెలిపారు. ఎస్‌జిటి ఎంపీపీఎస్ ఓబుళపురం, హెచ్. సునీత, ఎస్‌జిటి ఎంపిపిఎస్ కురుబ కాలనీకి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంపియన్ గా గెలిచిన ఉపాధ్యాయులకు ఏపీటిఎఫ్ సంఘం జిల్లా మండల శాఖా ల తరపున అభినందనలు తెలిపారు.

# మడకశిరలో వైసిపి వార్డు కమిటీలు డిజిటలిజషన్ కమిటీలు ఏర్పాటుకు సమావేశం

## - వైసిపి పట్టణ అధ్యక్షుడు బోయ సతీష్ కుమార్

**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జగనన్న సైనికుల బాగోగులకోసం కొత్తగా ఏర్పాటు చేయనున్న వైసిపి వార్డు కమిటీలు డిజిటలిజషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో సమావేశం నిర్వహించినట్లు వైసిపి పట్టణ అధ్యక్షుడు బోయ సతీష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగాఅయన మాట్లాడుతూ పట్టణంలోని 10,11,12,13 వార్డులలో వార్డుకమిటీ డిజిటలిజషన్ ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలతో చేర్పించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వైసిపినాయకులురవిశేఖర్ రెడ్డి,సోషల్ మీడి యా మాజీ కన్వీనర్ జయరాజ్, కౌన్సిలర్ అన్సర్ ఖాన్, నాయకులు సుదీర్ రెడ్డి,అంజలీ,అశ్వర్థనారాయణ,తదితరులునాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



## చిన్నపిల్లల సంపూర్ణ ఆరోగ్యాభివృద్ధికి ఆహార నియమాలు



**హిందూపురం ఫిబ్రవరి 09 (మనంన్యూస్):** మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ పట్టణములో ఉన్న అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలో చిన్నారులకు పిల్లల సంపూర్ణ ఆరోగ్యాభివృద్ధికి అందిస్తున్న ఆహార నియామాలు గూర్చి అవగాహన సదస్సులు జరిగాయి.రెండేళ్ల లోపు అందించవలసిన ఆహారం (మొదటి ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు,అటు పిమ్మట ఇంటిలో వండిన ఆహారం అదనంగా అందిస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వయస్సువరకు కొనసాగించుట) విషయాలపై ఈ నెల (పిబ్రవరి) 2 నుంచి 8 వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమము నిర్వంచినట్లు హిందూపురం ప్రభుత్వ జిల్లా వైద్య శాల విశ్రాంత మెడికల్ సూపరిండెంట్ , బీపీఎన్ఐ సంస్థ ట్రైనింగ్స్ నేషనల్ కోఆర్డి నేటర్ డా.కె.కేశవులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షకులుగా తనతో పాటు ఉత్తరప్రదేశ్ గోరఖపూర్ నుంచి ప్రొఫెసర్ డా.కె.పి.కుష్వాహ, మధ్యప్రదేశ్ ఇండోర్ నుంచి ఉల్కా జమాల్, కల్పనా గజరే శిక్షకులుగా వున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి (ఉత్తర ప్రదేశ్,మధ్య ప్రదేశ్,మహా రాష్ట్ర, తెలంగాణ) నుండి 21 మంది (నవజాత శిశువైద్యులు,చిన్న పిల్లల వైద్యులు, యోగ థెరపిశిక్షకులు,నర్సింగ్ ఆఫీసర్స్) శిక్షణ పొందారని తెలిపారు.





## పట్టు రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు



**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** పట్టు రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. మడక శిర పట్టణంలోని పట్టు పరిశ్రమ కార్యాలయం నందు సోమవారం పట్టు పరిశ్రమ పనిముట్లు, రోగ నిరోధక మందులను అయన రైతులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ, గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం పాలనలో పట్టు పరిశ్రమను నిర్వీర్యం చేసి రైతులకు రీలర్లకు రావలసిన బకాయిలను చెల్లిం చకుండా వదిలి వేయడం జరిగిందన్నారు. దీని వల్ల తీవ్రంగా పట్టు రైతులు రీలర్లు నష్టపోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిర మండలం గుండుమల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు పట్టు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోవడంతో పాటు, అసెంబ్లీ సమావేశంలో కూడా పట్టు పరిశ్రమలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిశీచిన విషయం తెల్సిందేనన్నారు.దింతోసంబంధితశాఖల మంత్రు లు స్పందించి గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన కార్యక్రమాలనుమళ్లీప్రారంభించడం జరిగింద న్నారు. దీనిలో భాగంగానే జనరల్ రైతులకు





50% సబ్సిడీతో, ఎస్సీ ఎస్టీ రైతులకు 90% సబ్సిడీతో యంత్ర పరికరాలను పవర్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్ అందిశీచడం జరుగుతుందన్నారు. జనరల్ రైతులకు 75% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో రోగ నిరోధక మందులు కూడా అందిశీచనున్నట్లు, వీటితోపాటు పట్టుపురుగుల షెడ్డు నిర్మించుకోవడానికి జనరల్ రైతులకు 75 శాతం సబ్సిడీ ఎస్సీ ఎస్టీ రైతులకు 90% సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. కావున అవసరమున్న రైతులు ఈ సదావ కాశాన్నిసద్వినియోగంచేసుకుని లబ్ది పొందాల్సి ందిగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగఒక్కలిగకార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ మడకశిర ఏడి హనుమంతరాయప్ప, తదితర అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అనంత ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు ప్రారంభం

త్వరలో ప్రెస్ క్లబ్ కమిటీకి ఎన్నికలు

**అనంతపురం ఫిబ్రవరి 09**
**మనం న్యూస్ ప్రతినిధి :**

అనంతపురం ప్రెస్ క్లబ్‌కు కమిటీ ఎన్నికలు నిర్వ హించడం కోసం సోమవారం అడ్ హాక్ కమిటీ వారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కార్యదర్శి రేపటి రామాంజనేయులు, సీనియర్ జర్నలిస్టులు మార్కండేయలు, భోగేశ్వర రెడ్డి, అమిలినేని రవిచంద్ర, కె.పి.కుమార్, విజయ భాస్కర్,అనిల్ కుమార్‌రెడ్డి,మల్లికార్జున, లక్ష్మీనారాయణ, నాగేంద్ర రెడ్డి, పి. భుజంగ రావు, తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌కమిటీ సభ్యత్వ నమోదుకు సంబంధించిన దరఖాస్తులను పాత్రికేయులకు అందజేశారు.ప్రెస్ క్లబ్ కమిటీ రిజిస్ట్రేషన్ తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమా వేశంలో నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరంతో పాటు ఎస్.కె. యూనివర్సిటి, జె.ఎన్. టి.యు,అనంతపురం రూరల్ పరిధిలో నివసిస్తున్న



పాత్రికేయులకు మాత్రమే ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. రు. 500 సభ్యత్వ రుసుము చెల్లించిన వారికి దరఖాస్తులు అందజేశారు.వాటిని పూరించి ఈ నెలాఖరు లోపు దరఖాస్తులను ప్రెస్ క్లబ్ లో అంద జేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించడానికి స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. అర్హులైన సభ్యులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుందన్నారు.సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు. ఓటింగ్ పద్దతిలో ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికలుజరుగుతాయన్నారు.కనుక అన్ని దిన, వార, మాస పత్రికలతో పాటు ఎలక్ట్రానిక్ మీడి యా జర్నలిస్టులు,సీనియర్, వెటరన్ జర్నలిస్టులు సభ్యత్వం స్వీకరించాలని నాయకులు కోరారు.

## కరాటే పోటీలో స్వర్ణ పథకాలు సాధించిన ఎన్ఎస్‌పిఆర్ విద్యార్థినిలు




**హిందూపురం ఫిబ్రవరి 09 మనంన్యూస్:** హైదరాబాదులో నిర్వహించిన ఐదవ కరాటే ఇంటర్నేషనల్ పోటీలలో ఎన్ఎస్‌పి ఆర్ మహిళ డిగ్రీ కళాశాల తరపున పాల్గొన్న ఎన్ఎస్ పి ఆర్ విద్యార్థినిలు స్వర్ణ పథకాలను సాధించినట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి తెలిపారు.కరాటే మాస్టర్ రామచంద్ర శిక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు సీఎం ఐశ్వర్య, ఇ. దుర్గా, హెచ్ వెన్నెల ఎస్ నికిత కరాటే పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి స్వర్ణ పథకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రగతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పథకాలను సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రామచంద్రన్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి వెంకటేషులు,ఎన్ సిసిఆఫీసర్,సరస్వతి,ప్రకాష్‌రావు ఎల్. ఆర్. రమేష్‌కళావతి సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## నిద్రగట్ట ఆలదపల్లిలో వైసిపి పంచాయతీ కమిటీలు ఏర్పాటుకు సమావేశం

– హాజరైన గోవర్ధన్ రెడ్డి హలుకూరు కాంతరాజు వాగేష్‌లు



**అమరాపురం, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు వైసిపి కార్యకర్తలకు అండగా పంచాయతీల కమిటీలను డిజిటలి జషన్ చేసేదానిలో భాగంగాసోమవారంఅమరాపురం మండలం, నిద్ర గట్ట,ఆలదపల్లి పంచాయతీలు కమిటీలు ఏర్పాటుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ కన్వీనర్ వైసి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, అమరాపురంసర్పంచ్,సంయుక్తకార్యదర్శిఎం.వాగేష్ తదితరులు హాజర య్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసిపి మరింత బలోపేతానికి పంచాయతీలకంటి ఏర్పాటు ముఖ్య ఉద్దేశం పంచాయతీ పరిధిలో 100మంది జగనన్న సైనికులను సిద్ధం చేసేందుకు డిజిటలిజషన్ చేయడంతో పాటు వారికి రూ5లక్షలుప్రమాదభీమాచేయడంజరుగుతుందన్నారు. ఆ వందమందికి కూడా పార్టీ అధిష్టానం ఐడెంటిటీ కార్డులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. కావున మండలంలో 11పంచా యతీలలో కమిటీలను పూర్తి చేయాల్సిందిగా వారు పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుమర్రి శ్రీరాములు, మడకశిర గోపి, రఘునందన్, వైసిపి సోషల్ మీడియా మాజీ కన్వీనర్,నిద్రగట్ట ఎంపీటీసీఅనసూయమ్మ కుమారుడు మంజునాథ్,ఆలదపల్లి సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న,తదితరులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సంస్థాగతంగా వైసిపిని బలోపేతం చేయండి

### జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం. ఫిబ్రవరి 09 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ నియోజకవర్గం క్లస్టర్ 3 పరిధిలో 16వ డివిజన్ నాయకులు సుకేశ్ కమి టీలను అనంత వెంకటరామి రెడ్డికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగాఅనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైసిపిని సంస్థాగతంగా బలోపేతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసారు. ప్రజలను రాజకీయంగా చైతన్య పరచాలని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి, మూడవ క్లస్టర్ పరిశీలకులు పాలమూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ కాగజ్ ఘర్ రిజ్వాన్, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, నాయకులు గోగుల రాధా క్రిష్ణ, జాన్, విజయ్ కుమార్,జిలాన్, మహబూబ్ బాషా, షామీర్,ఆజాం, పార్వతి, మాసూద్, పల్లవి, ఉమేష్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.లోకేష్



**డి. హీరేహాళ్ ఫిబ్రవరి 9 మనంన్యూస్:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు చీ. లోకేష్ పిలుపునిచ్చారు. ఈరోజు డి హీరేహాల్ మండలం కేంద్రంలో ఆటో ,హమాలి కార్మికులతో కలిసి గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్, సివిల్ సప్లై, భవన నిర్మాణ కార్మికులు, వెలుగు ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, జనరల్ హమాలీలు సహా అన్ని రంగాల కార్మికులు ఈ సమ్మెలో భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో , రైతు సంఘం జిల్లా కమిటీసభ్యుడు ఎంమల్లికార్జున, హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు లింగన్న, అమాలి సభ్యులు వన్నూరు స్వామి ,లక్ష్మన్న ,నాగరాజు తమ్మయ్య ,నాగేంద్ర ,ఆటో సభ్యులు ఉల్లిగప్ప ,రాము గోపాల ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ నరసాపురం కుంటకు సాగునీరు ఇవ్వండి

### డిప్యూటీ తహశీల్దార్‌కి వినతపత్రం



**సింగనమల ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** సింగనమల మండలం కేంద్రంలో శ్రీ రంగరాయల చెరువు దగ్గర నుండిసింగనమల చెరువు నుంచి గోవింద రావుపేట కాలవల దగ్గర వృధా అయిన కాలువ నీటిని శోధన పల్లి పంచాయతీలో ఉన్న ఈస్ట్ నరసాపురం కుంట కట్టకు నీటిని చేరేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ నారాయణ స్వామికి వినతి పత్రం అందించారు బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబి రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ సింగనమల చెరువు నుండి వృధాగా పోతున్న నీరును ఈస్ట్ నరసాపురం కుంటకు సాగునీరు అందించాలని ఆయన కోరారు పశువులకు మరియు భూగర్భ జలాలకు భూములకు సతాలు వస్తాయని వృధాగా చేయరాదని వెంటనే పనులను ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో చాకలి వెంకటేష్ , సురేంద్రబాబు, నాగ ముని తదిత రైతులు పాల్గొనడం జరిగింది

## ఏళ్ల తరబడి ఉన్న సమస్యలపై గొంతెత్తిన అబ్దుల్ కాలనీ వాసులు

- వీధి దీపాలు, తాగునీటి, రోడ్డు, డ్రైనేజీ సమస్యలపై మునిసిపల్ కార్యాలయాన్ని ఆశ్రయించిన ప్రజలు
- హిందూపురం అబ్దుల్ కాలనీ సమస్యలపై మునిసిపల్ చైర్‌పర్సన్ స్పందన



**హిందూపురం ఫిబ్రవరి 09 (మనంన్యూస్) :** హిందూపురం పట్టణంలోని 1వ వార్డు అబ్దుల్ కాలనీకి చెందిన ప్రజలు తమ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వీధి దీపాలు పనిచేయకపోవడం, రోడ్లు దెబ్బతినడం, కాలువల సమస్యలు మరియు తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, రాత్రి సమయంలో వీధి దీపాలు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వర్షకాలంలో రోడ్లు మరియు కాలువల సమస్యల వల్ల నీరు నిలిచి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అంతేకాకుండా రాత్రి సమయంలో మట్టి రోడ్డు కావడం మరియు రోడ్డు సరిగా లేకపోవడం తో క్రిమికీటకాలు, పాములు ఇండ్లలోకి చొరబడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వాపోయారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందని, తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మున్సిపాలిటీలో ఉన్నప్పటికీ, ఐదు ఆరు సంవత్సరాలుగా సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయని పేర్కొన్నారు. అలాగే తాగునీటి సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం గత నెల నుంచి పూర్తిగా నీరు రావడం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన మునిసిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. అబ్దుల్ కాలనీలోని సమస్యలను రేపు వార్డులో ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రాధాన్యతఆధారంగాపనులు చేపడతా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, డి.ఈ.ఈ. వాణి, మున్సిపల్ సిబ్బంది అబ్దుల్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న ముస్లీమ్ కుటుంబానికి రూ 8లక్షలు మంజూరు

### – ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు – బాధిత కుటుంబ సభ్యులు కెవన్ పల్లి సురేష్‌లు



**మడకశిర, ఫిబ్రవరి 09,మనంన్యూస్:** ఆపదలో ఉన్న ఓ పేద ముస్లీమ్ కుటుంబానికి అభ్యర్థించిన వెంటనే రూ 8 లక్షలు సిఎం సహాయనిది నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు, తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెవన్ పల్లి సురేష్ లు ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిబండ మండలం, కెవన్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటంబానికి చెందిన ముస్లీమ్ పాతిమా ఆమె క్యాన్సర్ బారిన పడి బెంగళూరులోని శ్రీ శంకర కాన్సర్ అస్పత్రిలో చికిత్స కోసం వెళ్లగా లక్షలుకొద్ది డబ్బులు కావాల్సి వస్తుందని అస్పత్రి వర్గాలు తెలియజేయగా ఆ కుటుంబం అంటుపట్టని పరిస్థితిలో బాధితురాలి కుటుంబ సభ్యులు కెవన్ పల్లి గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెవన్ పల్లి సురేష్ దృష్టికి తమ గోడును తీసుకెళ్లి వివరించగా తక్షణమే స్పందించిన సురేష్ ఇదే విషయమై ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకెళ్లి అభ్యర్థించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయనిధి వారితో మాట్లాడి కె ఎన్ పల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబశీ ముస్లీమ్ పాతిమా అస్పత్రి వైద్య చికత్స ఖర్చుల నిమిత్తం ఏపీ ప్రభుత్వం సిఎం ఆర్‌ఎఫ్ రూ 8 లక్షల డిడిని బెంగళూరు శ్రీ శంకర క్యాన్సర్ అస్పత్రికి మంజూరు చేస్తూ చేసిన ఉత్తర్వును ఆదివారం ఎమ్మెల్యే చేతులమీదుగా కెవన్ పల్లి సురేష్ లు కలసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజు చేయించిన సహాయంను తమ జీవితంలో మరచి పోలేమని, వారు ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా తమ బాధను అర్థం చేసుకున్న కెవన్ పల్లి సురేష్ తమకు అన్నివిధాలుగా అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## లేబర్ కోడ్స్‌ను తిప్పి కొడదాం దేశ వ్యాప్తసమ్మెను 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేద్దాం

### కరపత్రాలు విడుదల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్



**సింగనమల ఫిబ్రవరి 9 మనంన్యూస్ :** లేబర్ కోడ్స్ ను తిప్పి కొడదాం దేశ వ్యాప్తసమ్మెను 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేద్దాం కరపత్రాలు విడుదల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ అన్నారుసింగనమల మండలం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి కష్టజీవుల పొ ట్టలు కొట్టే వి.బి.జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి. పని హక్కును కాపాడుకుందాం కొత్త చట్టం రాష్ట్రానికి భారం కార్పొరేట్లకు లాభం . జయప్రదం చేయాలని. లేబర్ కోడ్స్ ను తిప్పి కొడదాం దేశ వ్యాప్తసమ్మెను 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేద్దాం కరపత్రాలు విడుదల చేస్తూ ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్...వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామాంజనేయులు కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల దగ్గర సమస్యలు తెలుసుకుని ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారం కోసం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆఖరి చావులో నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. వామపక్ష పార్టీల కృషితోనే ఈ పథకం వచ్చింది ఆ స్థానంలో తెచ్చిన కొత్త చట్టం విబిజి రాంజీ ఉపాధి హామీ హక్కును దెబ్బతీసింది కేంద్రం తన బాధ్యతను 90% నుండి 60% వరకు తగ్గించుకొని రాష్ట్రాలపై భారం మోపడం వల్ల భూస్వాములు పెత్తనం పెరిగి తిరిగి వలసలు ఆత్మహత్యలు గ్రామీణ నిరుద్యోగం పెంచుతుంది కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు అత్యధిక మంది కూలీలు పేద రైతులు ప్రయోజనం కలిగి చట్టంలో సమాన పనికి సమాన వేతనం అమలవుతున్న ఏకైక చట్టం స్వతంత్రం వచ్చిన 58 సంవత్సరాల తర్వాత పని హక్కు కల్పించిన ఈ చట్టం మన జిల్లా నార్పల మండలం బండ్లపల్లిలో ఫిబ్రవరి 26 సంవత్సరంలో ప్రారంభించిన ఈ చట్టం ఈ 20 సంవత్సరాల కాలంలో పేదల భూములు అభివృద్ధికి గ్రామాల మౌలిక సదుపాయాలకు ఎంతో ఉపయోగపడిన ఈ చట్టం వల్ల మన జిల్లాలో ఈ పథకం 19.06 దళితులు3.65 గిరిజనులు అనగా22 శాతం మంది అట్టడుగు వర్గాల పేదలు మిగిలిన వారు ఇరకబడిన కులాల వారు మైనార్టీలు అగ్రకులాలు చెందిన పేదలకు తెచ్చిన కొత్త చట్టం ఉపాధి హక్కును రామ్ రామ్ చెప్పింది గ్రామీణ పేదలకు ప్రజలకు మన జిల్లా అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగించి ఈ నూతన చట్టాన్ని రద్దుకే అవగాహన రాష్ట్ర సదస్సు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనంతపురం జరిగే సదస్సుకు వ్యవసాయ కూలీల కార్మికులు నిరుద్యోగులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ సమ్మెను విజయవంతం చేయాలని. ఇప్పటివరకు వేతనాలు పెంచుకునే వ్యవస్థ త్రయపక్షిక విధానం లేబర్ కోర్టులో రుద్దయిందా లేదా లేబర్ కోర్సులో ఒకే దేశం ఒకే వేతనం పేరుతో జాతీయ కనీస వేతనం రోజుకు 175 ప్రకారం వేతనాలు పెరగబోవు తగ్గుతాయి దేశంలో వేతనం కనీసంగా ఉన్న రాష్ట్రాన్ని కొలబద్ధంగా తీసుకున్నారు పని గంటలు 8 నుంచి 12 కు మార్చారు ఓవర్ టైం కు అదనపు జీతం చెల్లించకుండా చేశారు. తెలియజేస్తూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.. మేకల పెద్దన్న తులసి ప్రజానాట్యమండ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు లక్ష్మీపతి చంద్రశేఖర్ మట్టి చెంగల్‌లోఆదిన్నశ్రీనివాసులుహరిదాసునాగరాజు కుల్లాయి స్వామి కొల్లాయప్ప ఆంజనేయులుధనఆంజనేయులువెంకటనారాయణ. సుంకన్నరామకృష్ణ కొల్లాయప్పనాగయ్యరామాంజనేయులుపెద్ద కృష్ణసాంబశివుడులక్ష్మన్న వెంకటనారాయణ లక్ష్మీదేవినాగభూషణం ఆదినారాయణలాల్మనేనిలాలప్ప చామంతి అశ్విని నాగరాజుహనుమంతుచంద్రప్పరామాంజనేయులురాజేష్‌పాల్గొనడం జరిగింది.

# సత్యసాయి జిల్లాలో ఆర్ఎంపీ డాక్టర్లపై ప్రభుత్వ దాడులు ఆపాలి...

**– మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డినీ కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఆర్ఎంపీ డాక్టర్లు...**

**-తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి....**



**పుట్టపర్తి ఫిబ్రవరి 9 మనం న్యూస్:** సత్యసాయి జిల్లాలో ఆర్.ఎం.పి డాక్టర్లపై ప్రభుత్వ దాడులు ఆపాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గ ఆర్ఎంపీ డాక్టర్లు ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లి రఘునాథరెడ్డిని కలిసి ప్రత్యేకంగా విన్నవించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించి కుటుంబాలను పోషించుకుంటూ పేద ప్రజలకు మా వంతుగా చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిని కోరారు. ముఖ్యంగా సత్యసాయి జిల్లాలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెవిన్యూ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రవేట్ ఆర్.ఎం.పి వైద్యులపై దాడులు నిర్వహించి నోటీసులు ఇచ్చి తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తూ క్లినిక్ లు మూత పడేలా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రైవేట్ ఆర్ఎంపి వైద్యులపై దాడులు ఆపేలా స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని వారు కోరారు. ప్రవేట్ వైద్యుల సమస్యలను ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ ఆర్ఎంపి వైద్యులు పొగాకు జాకీర్, రెడ్డిపల్లి నాయుడు ,బుట్టి నాగభూషణం, హనుమంత రెడ్డి,నల్లమాడ సూర్యనారాయణ ,కృష్ణమూర్తి ,నారాయణ స్వామి, రఫీ , బాబ్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్15, కుస్తీ పోటీలలో జిల్లాలోని కోప్పల అనూష కు బంగారు పథకం




**పామిడి ఫిబ్రవరి 09 మనం న్యూస్:** స్థానిక మండల పరిధిలోనీ ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న కోప్పల అనూష చిత్తూరు జిల్లాలో ఈనెల 7వ తేదీ నుంచి 8వ తేదీలలో నిర్వహించిన అండర్15 బాల, బాలికల రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు, ఇందులో 39 కేజీల విభాగంలో కోప్పల అనూషలి బంగారు పథకాలు సాధించడం జరిగింది. కొప్పల అనూష బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు ప్రతిష్ట తేవడం ఆనందకర విషయం. తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీలలో . ఈ విషయం తెలుసుకున్న ఏ పి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ యాదవ్ మేడం పిఈటి టీ.నరేష్ కుమార్ మరియు జిల్లా ఆమెచర్ కుస్తీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ జాఫర్ అలీ , జిల్లా కుస్తీ కోచ్ ఎన్ రాఘవేంద్ర ,టీం కోచ్ షెక్ అల్లిషా అభినందించడం జరిగింది.




### జాతీయస్థాయి కరాటీ పోటీల్లో

## కదిరి పాఠశాలల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**కదిరి,ఫ్రిబ్రవరి 09 మనం న్యూస్ :** కరాటే మాస్టర్ షేక్షావలి ఆధ్వర్యంలో డ్రాగన్ షోటోఖాన్ కరాటే డో స్పోర్ట్స్ సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలు ఫిబ్రవరి 8, 2026న మక్తల్ ప్రాంతంలోని వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో కదిరి పట్టణానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఘన విజయాలు సాధించారు. బ్లూ మూన్ పాఠశాల విద్యార్థి విష్ణువర్ధన్ అండర్--14 విభాగంలో (వైట్ బెల్ట్) విజయం సాధించాడు. సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థులు దింబు శ్రీ, యశ్వంత్, రాజేష్‌లు అండర్--14 విభాగంలో వరుసగా వైట్ బెల్ట్, బ్రౌన్ బెల్ట్, బ్లాక్ బెల్ట్ విభాగాల్లో గెలుపొందారు. నారాయణ పాఠశాల విద్యార్థి ప్రజ్ఞాష్ అండర్--14 బ్లాక్ బెల్ట్ విభాగంలో విజయం సాధించాడు. ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని ఉబిచర్ల హారిక శ్రీజ కూడా పోటీల్లో ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచింది.అలాగే కటా, కుమితే విభాగాల్లో ఈ పాఠశాలల విద్యార్థులు మొదటి, రెండవ, మూడవ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బ్లూ మూన్ స్కూల్ అధినేత మంచి శివశంకర్, సెయింట్ థామస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షబ్బీర్, పద్మజ, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్ఫరాజ్‌తో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాలు కరాటే మాస్టర్స్ ఆంజనేయులు, ఖాజా పీర్ విద్యార్థులను అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన అడిషనల్ ఎస్పీ అంకిత సురాన

**పుట్టపర్తి ఫిబ్రవరి 9 మనంన్యూస్:** పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి




సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. వచ్చిన అర్జీలపై తక్షణమే విచారణ జరిపి చట్టపరంగా బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల నుండి వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 90, ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా కేంద్రానికి రావలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్ డివిజన్ కార్యాల యాల్లో అందజేయవచ్చని, అవి కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం అందిస్తామని స్పష్టం చేశారు. వివిధ సమస్యలకు సంబంధించిన 90,ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్, డిటిఆర్బి సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి : రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**పుట్టపర్తి ఫిబ్రవరి 9 మనం న్యూస్:** కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో నీసాయి ఆరామమం లో రౌండ్ టేబుల్ సమావేశం వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ,తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా,ఈ సమ్మెను శ్రీ సత్య సాయి జిల్లాలో జయప్రదం చేసేందుకు సోమవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె జరుగుతుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసల్లాగా మారతారని, ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులన్నీ కోల్పోతారన్నారు.లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, జీతభత్యాల బేరం ఆడుకునే హక్కు, కనీస వేతనాలు పొందే హక్కు, ఉద్యోగ భద్రత వంటివి కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో సి పీ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హరి, జీ ఎల్ నరసింహులు, లక్ష్మీనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు, బ్యాల్ల అంజి, పై పల్లి గంగాధర, సివిల్ సప్లై నాగరాజు,అంకి ముత్యాలు,సాకే వెంకటేష్, పక్రుద్దీన్ , అంగన్వాడి వర్కర్స్ సుజాత రమాదేవి, హేమలత, కాంగ్రెస్ నాయకులు, లక్ష్మీనారాయణ, పోతురాజు గంగాధర, వైఎస్ఆర్సిపి నాయకులు ఆవటాల రమణా రెడ్డి, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ సీఎం వార్నింగ్ పెడచెవిన పెట్టి

## అధిక రేట్లకు ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు ?


**– ఎవరెంత పెంచితే మాకెందుకులే అన్నట్టు మామూళ్ల మత్తులో ఎక్సేంజ్ అధికారులు?**

**పామిడి ఫిబ్రవరి 09 మనం న్యూస్ :**స్థానిక మండల పరిధిలోనీ మద్యం దుకాణ దారులు, తాగేవారిని టార్గెట్ చేస్తూ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాస్ హెచ్చరిక కూడా పెడచెవిన పెట్టి ఇష్టం వచ్చిన రీతిలో ఎమ్మార్పీ రెట్లకన్నా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు,ఎవ్వరైనా ఏమైనా అడిగితే ప్రభుత్వం జీవో వచ్చింది మేము ఇంతే మేము ఇష్టం వచ్చినట్టు ఇలానే విక్రయిస్తామంటున్న దుకాణ యజమానులు , కనీసం ప్రభుత్వం ఉంది అధికారులు ఉన్నారు అన్న కనీస భయం లేకుండా విక్రయిస్తున్నారు ,దీనికి తోడు అధికారులు కనీసం మండలంలో తనిఖీలు నిర్వహించిన పాపాన పోలేదు ,వీరికి ఏమైనా ముడుపులు అందాయ అని ప్రజల్లో నానుడి,ఇప్పటికైన పై అధికారూలు స్పందించి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



## బడా నాయకుల నిలయమైన ప్రభుత్వ కార్యాలయం

**నంబుల పూలకుంట ఫిబ్రవరి 9 మనం న్యూస్:** మండల కేంద్రం కొన్ని ప్రభుత్వ కార్యాలయం వద్ద బడా నాయకులు నిత్యం బంధువులాగా రావడం అధికారుల త్తో కబుర్లతో కాలక్షేపంతో గడుపుతున్నారు. ఇంక సామాన్య మధ్య తరగతి వారు ప్రభుత్వం యొక్క సేవలుకొరకు కార్యాలయం వద్ద గంటల ప్రకారం వేచి ఉండాలి ఆ బడా నాయకులు వెళితే అప్పుడు వారి యొక్క సమస్యను తెలియజేయాలి ఇలా అయితే సామాన్య మధ్యతరగతి ప్రజలకి ప్రభుత్వ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను తెలుసుకోవడం తెలియజేయడం కష్టతరంగా ఉన్నది సంబంధిత అధికారులు సమానత్వ హక్కు గురించి ఆలోచించాలి ఇప్పుడైనా ప్రభుత్వం యొక్క కార్యాలయాలు బడా నాయకుల నిలయము కాకుండా ప్రజలందరికీ వారి యొక్క సేవలు సమానంగా అందాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## శ్రీ సత్యసాయి జిల్లాలోటాప్ 10లో 3 నియోజకవర్గాలు

**పుట్టపర్తి ఫిబ్రవరి 9 మనంన్యూస్:** ఏపీ ప్రభుత్వం వివిధ ప్రామాణికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గాలకు ర్యాంకులు ప్రకటించింది. ఇందులో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మూడు నియోజకవర్గాలు 91 పాయింట్లతో టాప్ 10లో నిలిచాయి. హిందూపురం (5), పెనుకొండ (6), కదిరి (7)వ స్థానాల్లో ఉన్నాయి.